తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
22 జనవరి 2025
పేజీలు : 08
Follow :





# గ్రామాల్లో గందరగోళంగా గ్రామసభలు

- అజ్జమర్రిలో గ్రామస్తుల ఆందోళన
- అర్హులను మరిచిన అధికారులు
- ఇందిరమ్మ కమిటీ పేర్లను తప్పుపట్టిన గ్రామస్తులు
- భూమిలేనివారు గ్రామంలోనే లేనట్లుగా అధికారుల తీరు
- పక్షపాత లబ్ధిదారుల ఎంపికలపై గ్రామస్తుల ఆగ్రహం

**చిలప్ చేడ్, జనవరి 21, (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం జనవరి 26న ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను లబ్దిదారులకు అందజేయాలని సంకల్పించడంతో గ్రామాలలో గందరగోళ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లోనే లబ్ధిదారుల ఎంపిక చేసినట్లుగా పక్షపాతంతో లబ్ధిదారులను ఎంపిక చేశారంటూ ఆరోపణలతో గ్రామసభలు గందరగోళంగా మారాయి. మంగళవారం చిలిపిచేడ్ మండలం అజ్జమర్రి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసవత్తరంగా సాగింది. ఇందిరమ్మ ఇంటి సర్వేలో భాగంగా గ్రామంలోని నిరుపేదలను గుర్తించకుండా వారిని మొత్తానికి గ్రామంలోనే లేనివారిగా నిర్ధారించారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారింది. వారి వివరాలు సిస్టంలో జనరేట్ కాలేదని, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారులు తెలిపిన సమాధానంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ నిలదీశారు. భూమి జాగా ఉన్నవారిని అసలే భూమి లేనివారిగా ఎలా ఎంపిక చేశారంటూ అధికారులను నిలదీయడంతో సమాధానం చెప్పలేకపోయారు అధికారులు. ఇందిరమ్మ కమిటీకి సంబంధించిన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మిగతా 8లో..

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తాం



**పెబ్బేరు, జనవరి 21, (జనంసాక్షి):** ఇటీవల జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఇటుకూరు బిచ్చయ్య శెట్టి, జిల్లా కోశాధికారి బుస్స రమేష్ లను మంగళవారం కొత్తకోట ఆర్యవైశ్య సంఘం మహిళలు ఘనంగా సన్మానించారు. కొత్తకోట మాజీ ఎంపీపీ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు గుంత మౌనిక ఆధ్వర్యంలో దాదాపు 30 మంది మహిళలు నూతన కమిటీని శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోశాధికారి బుచ్చయ్య శెట్టి, రమేష్ లు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. జిల్లాలో పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉచితంగా వసతి కల్పించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని దీనికి జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ ముఖ్యంగా మహిళలు సహకరించాలని కోరారు. వసతి గృహాల ఏర్పాటుకు వైశ్యులు ఆర్థికంగా సహకరించాలని కోరారు త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి సంఘంలో చురుకైన పాత్ర పోశించేవారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి సంఘంలో పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు. సంఘంలో గ్రూపులు విడనాడి అందరూ ఏకతాటిపై రావాలని విజ్ఞప్తి చేశారు. పూర్తిస్థాయి కమిటీతో వచ్చే నెలలో ప్రమాణ స్వీకారం ఉంటుందని వారు తెలిపారు. సంఘంలో ఆర్య వైశ్య మహిళలు కూడా ముందుండి కార్యక్రమాలు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, స్థానికులు ప్రసన్నలక్ష్మి, స్నేహ, రాధిక, స్వప్న, శ్రీలత, కవిత, సంధ్య, లక్ష్మి, జ్యోతి, శంకర్, విజయ్ కుమార్, అశోక్, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి

- నాయీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవ
- రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్



మిగతా 8లో..

# జాబితాలో లబ్ధిదారుల పేర్ల గల్లంతుపై ఆందోళన



**న్యాల్‌కల్, జనవరి 21, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారుల పేర్లు జాబి తాలో గల్లంత కావడం పట్ల మండలంలోని ఖలీల్ పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉప తహసిల్దార్ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన "ప్రజాపాలన" కార్యక్రమం లో భాగంగా పలువురు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అర్హత కలిగిన రూ: 2 లక్షల రుణమాఫీ, రైతులకు పంట నష్టపరిహారం అందకపోవడం పట్ల మండల వ్యవసాయ అధికారి దృష్టికి గ్రామానికి చెందిన యువ కులు కృష్ణ, రాజు, మల్లేష్, నర్సింలు, తదితరులు తీసుకువచ్చారు. ఉప తహసిల్దార్ రాజిరెడ్డి "ప్రజా పాలన" పథకాల అమలు, దరఖాస్తుల స్వీకరణ, తదితర అంశాలపై వివరించారు. అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతలో కుటుంబం పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి
- నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి
- ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా, శారీరకంగా కృంగదీస్తుంది

మిగతా 8లో..



# మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, ఆర్సీ, జనవరి 21, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను 24 గంటలు పని చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండల, పట్టణ సీ లఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరు ముందుగా తన దృష్టికి తీసుకువస్తే ఎక్కడ మెరుగైన సేవలు అందుతాయో వాటి వివరాలను తెలపడంతో పాటు మెరుగైన వైద్యం అందే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందేందుకు నెలల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి ఉండేదని కానీ వైద్యులుగా తనకు రోగుల బాధలు తెలుసు కాబట్టి ప్రాధాన్యక్రమంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేయించడం జరుగుతుందని. ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగే వరకూ తాను పని చేస్తానన్నారు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు ప్రతి ఒక్కరికి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటయ్య, కౌన్సిలర్లు జక్కా రాజ్ కుమార్ రెడ్డి, సునేంద్ర, నిజాముద్దీన్, అచ్యుతారెడ్డి, బాదం నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవితకు పదో తరగతి కీలకం

- ఇష్టపడి చదివితే ఫలితాలు సులభం
- ఎడుకేషన్ మోటివేషన్ స్పీకర్ రవీంద్ర ధీర



**వనపర్తి, జనవరి 21, (జనంసాక్షి):** జీవితంలో ఉజ్వల భవిష్యత్తు చేకూరడానికి విద్యార్థులకు పదో తరగతియే కీలకమని ఎడుకేషన్ మోటివేషన్ స్పీకర్ శ్రీ రవీంద్ర ధీర ఉద్బోధించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలోని అన్ని మేనేజ్ మెంట్లకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ప్రేరణా తరగతులకు మండల విద్యాదికారి షేక్ ఫరూక్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర ధీర మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం చదివి ఉన్నత శిఖరాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు జీవితంలో పెను మార్పు కు దారి తీస్తాయని, అందుకోసం విద్యార్థులు అత్యంత ఆనందంగా సిద్ధం కావలసి ఉందన్నారు. విద్యార్థులు సాధించిన మంచి ఫలితాలు తల్లి తండ్రులకు, ఉపాధ్యాయులకు అపూర్వ అనుభూతిని కలిగిస్తాయని, ఇది మాటల్లో వర్ణించడం కష్ట మన్నారు. కష్టపడకుండా ఇష్టపడి చదివితే ఆశించిన ఫలితాలు లభిస్తాయని అన్నారు. విద్యను బోధించడంలోను అభ్యసించడంలో ఆచరించాల్సిన పలు సులభమైన పద్ధతులను, మెళకువలను ఆయన వివరించారు. వివిధ పాఠశాలలకు చెందిన గెజిటెడ్ హెడ్ మాస్టర్లు మద్దిలేటి, నాగరాజు, లక్ష్మీనారాయణ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేష్‌నాయక్, ఆంజనేయులు, లక్ష్మి నారాయణ రెడ్డి, జీ.ఆనంద్ కుమార్, ఇసాక్ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ మాజీ చైర్మన్ పిల్లోడి జయమ్మ



**సదాశివపేట, జనవరి 21, (జనంసాక్షి):** పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ పిల్లోడి జయమ్మ అన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని 1వ వార్డ్, 13వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లోడి జయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గత బిఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభా...గ్రామ సభా

- మాగనూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులదే హవా
- వేదికపై కాంగ్రెస్ నాయకులు
- విస్తుపోయిన జనం



**మాగనూర్, జనవరి 21, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల హవా కొనసాగుతున్నది. గ్రామసభల్లో ప్రజలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సభా వేదికపై కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనితో ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. మంగళవారం మాగనూర్ మండలం మందిపల్లిలో జరిగిన గ్రామ సభలో వేదికపై ఎమ్మెల్యే శ్రీహరి తో పాటు కాంగ్రెస్ నాయకులే ఆశినులయ్యారు. దాంతో ఇది వాస్తవంగా సి ఎం.రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రజలు వాపోతున్నారు. వాస్తవానికి ప్రజాపాలన అమలు చేసి పేదలకు న్యాయం చేయాలనుకుంటే గ్రామ సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారనీ ప్రశ్నిస్తున్నారు. ఇలా జరిగితే ప్రజలకు ఎలా న్యాయం జరుగుతుందని వాపోతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వం పార్టీ నాయకులకు అతీతంగా పారదర్శకంగా అమలు చేయాలని కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తాం

- హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి



**కోహెడ, జనవరి 21, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథ కాలు ద్వారా లబ్ధి పొందుతారని హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతివారికి ప్రభుత్వ పథకాలు వర్తించేల చూస్తామని ఆర్డిఓ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పథకాలు అందరికీ సమానంగా వర్తిస్తాయని అందుకు అధికారులు ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా వ్యవహరిస్తారని ఆర్డీవో అన్నారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యకర్తలకు వారి అనుచరులకే అన్ని పథకాలలో చోటు కల్పించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ, ఏపిఓ రంగనాయక్, ఏఈఓలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత దాతృత్వంతో దారి లైట్ల వెలిగింపు



**నర్వ, జనవరి 21, (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో శ్రీపూరం గ్రామంలో చాలా సంవత్సరాల నుండి గ్రామస్తులు కల్వాల్ గ్రామంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న సంతకి శ్రీపురం, గ్రామ మహిళలు చిన్నపెద్దలు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో చాలా చీకటిగా ఉండి ప్రజలు పడుతున్న అవస్తాను గమనించిన గ్రామ కాంగ్రెస్ నాయకుడు వాల్దాస్ సుదర్శన్ గౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ద్, వాకిటి శ్రీహరి దృష్టికి ఈచీకటి విషయాన్ని తీసుకెళ్లి ఎమ్మెల్యే ద్వారా సంబంధిత అధికారులకు చెప్పించి, మండల కాంగ్రెస్ ప్రసిడెంట్ చెన్నయ్య సాగర్ చొరవతో ఈరోజు పాఠశాల దగ్గర సింగల్ ఫెజ్ ట్రాన్సపార్మర్ కట్టపై ఫిట్ చేయించి లైట్స్ వెలిగించారు. సొంత డబ్బులు వెచ్చించి రాత్రి వేళలో పాములు, తేల్లా భారీ నుండి గ్రామస్తులకు విముక్తి కలిగించి గ్రామస్తుల కళ్ళలో ఆనందాన్ని నింపిన సుదర్శన్ గౌడ్‌కి, లిక్కి చంద్రశేఖర్, డీలర్ కుర్మారెడ్డి గడ్డమీద రాంచందర్ గౌడ్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** ఉట్కూర్ మండలం పెద్ద జాత్రం గ్రామానికి చెందిన శివకుమార్ కుటుంబానికి 39 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిజెపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ మాట్లాడుతు ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందినందిన వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సహకారంతో మంజూరు అయ్యాయని నందు నామాజి తెలిపారు. పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్, పెద్ద జత్రం మాజీ ఎంపిటిసి కిరణ, భరత్, మహబూబ్ అలీ, ఆశప్ప, సోమేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

> ఆర్డీవో రవీందర్ రెడ్డి



**సదాశివపేట, జనవరి 21, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఆర్డీవో రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ఆర్డీవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదు అయిన వారికి సంక్షేమ పథకాలు 100 శాంతం అందుతాయని, ఇందులో గ్రామ ప్రజలు ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మధు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కబరస్తాన్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా డిసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్



**మానవపాడు, జనవరి 21, (జనంసాక్షి):** అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ ఛత్తీస్గడ్ ఇన్చార్జి వర్యులు ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, మానవపాడు మండల పరిధిలోని కొర్విపాడు గ్రామంలో ముస్లింల కబరస్థాన్ స్థలాన్ని ఇతరులు ఆక్రమించుకోవడం జరిగినది అని ఇట్టి విషయంపై ఎస్ఏ సంపత్ కుమార్ కలెక్టర్‌తో, మాట్లాడి కబరస్తాన్ స్థలాన్ని కేటాయించినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినదని జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో రుక్మత్ దౌల, వలి, రఫిక్, ఇక్బాల్, బందేనవాజ్ ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో రసాభాసగా గ్రామసభలు



**మనోహరాబాద్, జనవరి 21, (జనంసాక్షి):** మనోహరాబాద్ మండలంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. కొనయపల్లి పిటీ, కొండాపూర్ గ్రామాల్లో అధికారులు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమాలలో అనర్హులకు ఇండ్ల పేర్లు రావడం, ఆత్మీయ భరోసా పథకంలో అనర్హుల పేర్లు రావడంతో గ్రామస్తులు అధికారులపై ఆందోళనకు దిగారు.

# మాయమైన ప్రజాపాలన దరఖాస్తులు



> ఇప్పుడు ప్రజాపాలన గ్రామసభలతో కాలయాపన
> ప్రజలను గోల్మాల్ చేయడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పథకాలు అందించడం ఉత్తమాటేనా

**కోహెడ, జనవరి 21, (జనంసాక్షి):** ప్రజా పాలన దరఖాస్తులు ఎక్కడ పోయినాయి, ప్రజాపాలన గ్రామసభల పేరుతో కాలయాపన చేయడమే మీరు చేసేదని కాలయాపన చేయడం ఏమిటని బిజెపి మండల మాజీ అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అధికారులను ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సబబు అని ప్రజలను గోల్మాల్ చేయడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి పథకాలు అందించడం వట్టి మాటలేనా అని ఆయన మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులతో అన్నారు. సభలో చదివిన జాబితాలోని ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు కూలీలకు ఇచ్చే భరోసా, కొత్త రేషన్ కార్డులు అందరికి వస్తాయా, లేక గ్రామసభ వరకే సంతోషం పరిమితం అవుతుందా రానివారికి తీసుకొనే దరఖాస్తులు చెత్తబుట్టలోకేనా వారికి ఇచ్చేది ఉందా తేటతెల్లం చేయాలని స్థానిక బిజెపి నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వేంకటేశం మాట్లాడుతూ కోహెడ గ్రామ సభలో హాజరైన ప్రజలను చూస్తే చాలా భాధగా ఉందని అన్నారు. ఎన్నో రోజులుగా కొత్త రేషన్ కార్డులకు, ఇండ్ల కోసం, కొత్త పింఛన్‌కు, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇస్తానని చెప్పిన 12 వేల భృతి కోసం, దరఖాస్తులు చేసుకొని ఎదురుచూపులు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగిలింది. మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోవడానికే పరిమితం కావడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల శ్రీనివాస్, గోవిందు సురేష్, నరాల శ్రీకాంత్, గోగికారి సతీష్, ముంజ విద్యాసాగర్ గౌడ్, తుపాకుల నరేష్, గడ్డం మహేష్, తదితరులున్నారు.

# గ్రంథాలయ పుస్తకాలని సద్వినియోగం చేసుకోవాలి

> మార్కెట్ కమిటీ సుధాకర్ రెడ్డి




**మునిపల్లి, జనవరి 21, (జనంసాక్షి):** గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మునిపల్లి ప్రాదమిక పాఠశాలలో గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటుగా గ్రంథాలయ పుస్తకాలను కూడా చదువుకో వాలని సూచించారు. నేటి సమాజంలో పుస్తక పఠనం క్రమంగా తగ్గుతుందని విద్యార్థి దశనుండే పిల్లలకి పుస్తక పఠనంపై ఆసక్తి కలిగిస్తే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మునిపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో నూతన భావనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రంథయాలనికి ప్రతి రోజు సరైన టైం టేబుల్ కేటాయించి చదివిస్తే విద్యార్థుకి పుస్తకాలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భీంసింగ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాదవి, ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ఖమ్మంపల్లి సంగమేశ్వర్, నరేష్, పాఠశాల ఉపాధ్యా యులు, మధు రిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, ఆంజనేయులు, కరుణాకర్ రెడ్డి, ఋుష్రా, రూమ్ టు రీడ్ లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్ రెడ్డి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

> వారి కుటుంబానికి అండగా ఉంటాం
> మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**రాయికోడ్, జనవరి 21, (జనంసాక్షి):** సంగాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ భర్త అయిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం రాత్రి బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, పైతర సాయికుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, ప్రధాన కార్యదర్శి కే శంకర్‌లతో కలిసి సంగాపూర్ గ్రామంలోని ఇటీవల చనిపోయిన సుభాష్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సుభాష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సుభాష్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ నాగేష్ తండ్రి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ సొసైటీ చైర్మన్ హనుమంతు, వరము మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు తుకారాం, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, మాజీ కోషన్స్ సభ్యులు ఆబిద్ అలీ, తాజా మాజీ సర్పంచులు హనుమంతు, దండు నాగార్జున, బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అంజు, సీనియర్ నాయకులు టోపాల రాములు, కాశీ బసవరాజ్, కాజమియా, పవన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

> ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 21, (జనంసాక్షి):** అర్హులైన వారు అందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాల అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని చాంద్ ఖాన్ పల్లి, మంగల్ పేట్ రెండు, మూడు. వార్డుల్లో, మండలంలోని మాధ్వార్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఒక్కరి కూడా రేషన్ కార్డ్ రాలేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోని కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, సద్దాం, హనుమండ్లు, అభిషేక్ శేట్కర్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహేర్ అలి, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసిలు, జ్ఞానేశ్వర్, పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- 85 కోట్లతో హస్నాబాద్ మీదుగా డబుల్ రోడ్డు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య



**రాయికోడు, జనవరి 21, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అన్ని విధాల సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని హస్నాబాద్, ఔరంగానగర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపిడిఓ ఎంఏ షరీఫ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ ఈరోజు ప్రారంభమైన గ్రామసభలు 24 వరకు నాలుగు రోజుల పాటు అన్ని గ్రామాలలో జరుగు తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు గ్రామసభల ద్వారా పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సింగతం నుండి కోడూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 30 కోట్ల రూపాయలతో మంత్రి దామోదర్ ప్రాతిపాదనలు సిద్ధం చేయించారని తెలిపారు. అనంతరం అర్హుల లిస్టును అధికారులు చదివి వినిపించారు. పలు గ్రామాలను కూడా అధికారులు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి సరికా, ఏఈఓ కల్పన, ఏపీవో రమేష్, రిటైర్డ్ వార్డెన్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, రైకోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎండి రఫీక్, మాజీ ఎంపీటీసీ జీ విట్టల్, మహంకాళి, తాజా మాజీ సర్పంచులు హనుమంతు, నాగార్జున, మాజీ సర్పంచ్ ఆలీముద్దీన్, హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మోహన్, నాయకులు మొదల్ల విటల్, సుభాష్, యాదవ్, ఆనంద్, వీరేందర్ పాటిల్, దండు అంజన్న, పెద్ద గొల్ల విట్టల్, పాండు, ఆంజనేయులు నవీన్, పల్లి శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ, జనవరి 21, (జనంసాక్షి):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని చేగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభలలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి నోచుకోలేదనీ అన్నారు, కృష్ణా మండలంలోని వివిధ గ్రామాలలో రహదారులు లేక వివిధ గ్రామాల ప్రజలు, నానా ఇబ్బందులు, పడుతున్నారని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కృష్ణ మండలానికి వివిధ గ్రామాలకు సిసి రోడ్లు వెయ్యడం జరిగిందన్నారు. కృష్ణా మండలంలో తాగునీటికి ఇబ్బంది ఉంటే చేతి పంపుల ద్వారా నీళ్లను అందించడం జరిగింది నేడు ఈ వేదికద్వార తెలియజేస్తున్నా అన్నారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డులు, ఇవ్వలేని పరిస్థితుల్లో ఉంటే మన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఏనాడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలను కానీ ఉచిత బస్సు, ప్రయాణం కానీ 500 కు గ్యాస్ సిలిండర్ కానీ 200 యూనిట్ల కరెంటు రైతులకు వడ్ల బోనస్ మిగతా మిగతా ఇవ్వడానికి మన కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, రైతులు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## ఈ నెల 23న జిల్లా స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలు

**మఖ్తల్, జనవరి 21, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రటెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి ఎన్. వెంకటేష్, ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ గురువారం మక్తల్ సంగంబండ రోడ్డులో గల సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు జిల్లా స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు పాఠశాల, బోనఫైడ్‌తో, క్రీడా దుస్తులు ధరించి హాజరు కావాలని బి.దీప తెలిపారు. జిల్లాస్థాయి టెన్నికైట్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు బాలికలను నలుగురు బాలురను ఎంపిక చేసి ఈ నెల 26న హైదరాబాద్ అంబర్‌పేట టెన్నికాయిట్ గ్రౌండ్లో జరుగు రాష్ట్రస్థాయి టెన్నికైట్ ఎంపికలకు పంపుతామని జిల్లా కార్యదర్శి బి.దీప తెలిపారు. ఈ జిల్లా స్థాయి రింగు బాల్ ఎంపి కలను జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎంపికలను నిర్వహణ కార్యదర్శులు పీఈటీలు అమ్రేష్, రమేష్, దామోదర్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆమె తెలిపారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మాగనూరు, జనవరి 21, (జనంసాక్షి):** పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని మందిపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన ఉంటుందని అన్నారు. పేదలకు అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం కోసమే గ్రామ సభలు ప్రభుత్వం నిర్వహిస్తున్నది అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక్కటి కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వాలు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన రేషన్ కార్డులు మళ్ళీ నేడు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, మాగనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్, నాయకులు శివరామరెడ్డి, కూన్సి, నాగేంద్రప్ప నరసింహారెడ్డి, మందిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు అధికారులు ఎంపీడీవో రహమ్మతుద్దీన్, ఎంపీవో విజయలక్ష్మి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతరను విజయవంతం చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

- మండల యూత్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్



**కృష్ణ, జనవరి 21, (జనంసాక్షి):** కృష్ణ గ్రామ శ్రీ క్షీరలింగేశ్వర స్వామి జాతరకు నిధులు కేటాయించి ఎన్నడూ లేని విధంగా రోడ్లు, పరిశుభ్రత, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్లు, ద్వారం విద్యుతాలంకరణ చేయించి, నది వరకు ఊరు బయట నుంచి బైపాస్ రోడ్డు వేయించి విజయవంతం చేసిన ఎమ్మెల్యే శ్రీహరికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలా ఏ ఎమ్మెల్యే కూడా ఇంత అద్భుతంగా చేయలేని స్థితి, జాతరకు వచ్చే భక్తులకు ఎ టువంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించి జాతరను అంగరంగా వైభవంగా జరిపి నందుకు కృష్ణ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జాతీయ వైద్య బృందం



**బిజినపల్లి, జనవరి 21, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు జాతీయ జనాభా పరిశోధన బృంద సభ్యులు డాక్టర్ మాళవిక, డాక్టర్ కవితలు తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, మౌలిక సదుపాయాలు, మందుల నిలువలను, ఆస్పత్రి ఆవరణలోని పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారు తీసుకుంటున్న చికిత్సల గురించి, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం శివకుమార్‌ని అడిగి రికార్డులను, రిపోర్టులను తనిఖీ చేశారు. జాతీయ బృందం పర్యటన ప్రధాన ఉద్దేశం ప్రభుత్వము రూపొందించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు పరుస్తున్నారు అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఒ. రేణయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, పర్యవేక్షణ సిబ్బంది రమేష్, కే.గంగ, అశోక్ కుమార్, శ్వేత, మంగ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందుతుంది



**సిద్దిపేట టౌన్, జనవరి 21, (జనంసాక్షి):** సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ మంజుల,యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి మల్లు ఉపాధ్యక్షుడు బండారి కనకరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని. రేషన్ కార్డులు రానివారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వారి పేర్లు రాకుంటే అధికారులకు మరొక దరఖాస్తు ఫారాని నింపి ఇవ్వాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మంచి పథకాలు అందజేస్తున్నదని ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని అన్నారు. మరో మూడు రోజుల పాటు దరఖాస్తు చేయనివారు మీ వార్డులో నిర్వహించే వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ రాజిరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా సెక్రెటరీ జంగాని శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు నాయిని సాయి, మల్లు ఉపాధ్యక్షుడు కనకరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "జనంసాక్షి" గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**రాయికోడ్, జనవరి 21, (జనంసాక్షి):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, దిన దినాభివృద్ధి సాధిస్తున్న "జనంసాక్షి" దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ (గోడపత్రిక)ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య ఆవిష్కరించారు. రాయికోడ్‌లోని ఎస్సీ బాలికల గురుకుల పాంశాలలో మంగళవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపీడీఓ హరీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కేదార్నాథ్ పాటిల్, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పత్రికలు మరింతగా కృషి చేయాలని పేర్కొన్నారు. "జనంసాక్షి" దినపత్రిక అనధి కాలంలోనే మెరుగైన వార్త సేకరణ, ప్రజా సమస్యలను వెలికి తీయడం. జిల్లా ఉన్నత అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ఎంతో శుభ సూచికమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ యువ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచుల పురం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, నాయకులు చరణ్, తులసీదాస్, నాగభూషణం, విట్టల్, బక్కప్ప, కృష్ణ, అంబన్న, హనుమాన్ గౌడ్, బాలయ్య, రాజకుమార్, రవిపాటిల్, వీరేశం, రాజకుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## రహదారిపై జాగ్రతలు తీసుకోవాలి



**మనోహరబాద్, జనవరి 21, (జనంసాక్షి):** మనోహరబాద్ మండలం జాతీయ రహ దారి 44 హైవే రామయపల్లి బ్రిడ్జి దగ్గరలో గల యు టర్న్ వద్ద లారి యు టర్న్ అవుతుండగా హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపుగా వెళ్తున్న కార్ స్క్రాప్ లోడ్‌తో ఉన్న డీసీఎం డీ కొనగా డీసీఎం డ్రైవర్‌కు కాలు విరిగింది, డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. పలుమార్లు రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నందున జిఏంఆర్ అధికారులు యు టర్న్ తీసివేయలని ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారులు రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

➢ రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్



**నంగునూర్, జనవరి 21, (జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మయి పల్లి గ్రామంలో రాజగోపాల్పేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్టీ మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు రాజగోపాల్పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్ సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, మైనర్‌లకు వాహనాలిస్తే తల్లిదండ్రుల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి దేవికి దేవి, కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి మాజీ సర్పంచ్ లత కృష్ణ, మల్యాల నరసింహులు పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి

➢ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు
➢ కూచుకుల్ల రాజేష్ రెడ్డి





**బిజినేపల్లి, జనవరి 21, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు, మంగళవారం మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ను సందర్శించి ప్రభుత్వం విద్యార్థులకు అందించిన నూట అరవై రీడింగ్ చైర్స్, గ్రీన్ బోర్డ్స్ ను పంపిణీ చేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాఠశాలను సందర్శించినప్పుడు ఓ విద్యార్థి పాఠశాలల్లో మాకు రీడింగ్ చేసి లేవు సార్ అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయంపై అసెంబ్లీలో గురుకుల పాఠశాలలలో మౌలిక వసతులు సరిగ లేవని మాట్లాడడంతో విద్య కమిషనర్ స్పందించి రాష్ట్రంలోని అన్ని గురుకులాల పాఠశాలలకు రీడింగ్ చైర్స్, గ్రీన్ బోర్డ్స్ పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చదువుల్లో బాగా రాణిచి తల్లిదండ్రులకు, పాఠశాల అధ్యాపకులకు, నియోజకవర్గానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సుమతి మాట్లాడుతూ పాఠశాలపై, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి రీడింగ్ చైర్స్, గ్రీన్ బోర్డ్స్ ఇప్పించిన ఎమ్మెల్యేకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు, వెంకటస్వామి, తిరుపతయ్య, నజీర్, పండ్ల పాషా, రామ్ చందర్, సైదులు, వెంకటేష్ గౌడ్, బంగారయ్య, ఖలీల్, శ్రీనివాస్ గౌడ్, బాల్రాజ్, రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్, మిద్దె సూరి, ఆవంతి శంకర్, రామన్ గౌడ్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు

➢ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
➢ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
➢ ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సంక్షేమ పథకాల మంజూరు కోరుతూ ప్రజా పాలన సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను జనవరి 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగింది. రూపొందించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా, ఇంకా అర్హత ఉన్న లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ప్రజల సమక్షంలో తెలుసుకోడానికి జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు, వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5 లక్షల ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. తర్వాత మరో రెండు గ్యారంటీలు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం కొగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి

➢ తహసిల్దార్ వరలక్ష్మి





**వీపనగండ్ల, జనవరి 21, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వరలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని అన్నారు. ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి 4 పథకాలను ప్రజలకు అందే విధంగా కార్యచరణ చేపట్టిందని అన్నారు. నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని గ్రామ ప్రజలు మాకు పథకాలు రాలేదని ఎవరు నిరాశ చెందవద్దని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అర్హత ఉండి జాబితాలో పేరు లేని వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, గిర్దావరి కురుమూర్తి, గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి సెక్రటరీగా బంగారి పర్వతాలు




**బిజినేపల్లి, జనవరి 21, (జనం సాక్షి):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐఎసి టియుసి సెక్రెటరీగా బంగారి పర్వతాలను నియమిస్తున్నట్లుఐ ఎన్‌టియుసి కేంద్ర కమిటీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బంగారి పర్వతాలు మాట్లాడుతూ ఐఎన్‌టియుసి యూనియన్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించినందుకు తమ సేవలను గుర్తించి తమపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా యూనియన్ కార్మిక వర్గానికి ఎల్లవేళలా సేవ చేస్తానని ఆయన అన్నారు,నేషనల్ జర్నల్ సెక్రటరీ, ఆర్‌డి చెంద్రశేఖర్, -ఐ టియుసి ఐఎల్ ఓ సత్య జీత్ రెడ్డి, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్, నేషనల్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, ఐఎన్టియుసి సెకరెటరీ జనరల్ ప్రసాద్, కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణ మండలంలో జరిగిన గ్రామ సభలు



**కృష్ణ, జనవరి 21, (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూర్, గురుజాల్, ఖాన్ దొడ్డి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో ఎంపీడీఓ జానయ్యా మాట్లాడుతు పేదలు, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు చేసుకొని వారు మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ సభల్లో ఎంపీడీవో జానయ్య, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఏఈవో రవి, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి, చెవిటోళ్ల తిమ్మరాజు (తిమ్ము), ఏఎస్ఐ సురేందర్ బాబు, ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలోని పలు గ్రామసభల్లో గ్రామస్తుల ఆందోళనలు



**నంగునూరు, జనవరి 21, (జనంసాక్షి):** నంగునూరు మండలంలోని తిమ్మాయి పల్లి, గట్ల మల్యాల ముండ్రాయి, పాలమాకుల కోనాయిపల్లి, సంతోష్ నగర్ పలు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు ఆత్మీయంగా ఇందిరమ్మ భరోసా పలు స్కీములకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలు ఏర్పాటుచేసి లబ్ధిదారుల లిస్టును గ్రామ సభలో చదవడం జరిగింది లిస్టులో లేనివారు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగింది. ముండ్రాయి, తిమ్మాయిపల్లి గ్రామంలోని గ్రామసభల్లో 110 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు చదవడంతో అందులో ఇందిరమ్మ ఇళ్లలో నిజమైన అర్హులైన నిరుపేద కుటుంబాలకు లబ్ధిదారుల ఎంపికలు లిస్టులో పేరు రాకపోవడంతో అధికారులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను, గ్రామస్తులు నిలదీయడం జరిగింది. విషయం తెలుసుకొని జిల్లా పంచాయతీ దేవికి దేవి తిమ్మాయపల్లి గ్రామ సభకు చేరుకోని నిజమైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లాలలో అవకాశం కల్పిస్తామని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవికి దేవి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శంకర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపీ ఓ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ ఏఈవోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- చేర్యాల తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్
- ఆకునూరులో సంక్షేమ పథకాలపై గ్రామసభ



**చేర్యాల, జనవరి 21, (జనంసాక్షి):** అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల, రైతు భరోసా పథకాలు ప్రభుత్వం అందించనుందని చేర్యాల తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు తహసిల్దార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో తొమ్మిది వందల మందికి రైతు రుణమాఫీ కింద రూ.7 కోట్ల 50 లక్షల రూపాయల రుణమాఫీ, 117 మందికి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 77 మందికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు, కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని, భూమని బాలరాజు, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, రణం శ్రీకాంత్, అనుముల రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలి

- చేర్యాల ఎస్సై నీరేష్ ఆధ్వర్యంలో అవగాహన



**చేర్యాల, జనవరి 21, (జనంసాక్షి):** వాహనాలు నడిపేటప్పుడు ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధ నలు పాటించి జాగ్రత్తగా నడపాలని చేర్యాల ఎస్సై నీరేష్ సూచించారు. మంగళవారం చేర్యాల పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆకు నూరు గ్రామంలో సిబ్బందితో కలిసి గ్రామంలో వాహనదారులకు ప్రయాణికులకు ప్రజలకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి నడపవద్దని సూచించారు. వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కల్పించారు.



# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు

**హత్నూర, జనవరి 21, (జనంసాక్షి):** ఈ నెల 25 నుండి 28 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన జీపు జాత మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని భాజాపా, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పోరేట్ వ్యవస్థలకు అనుకూలంగా పని చేస్తున్నాయని ఆయన విమర్శించారు. వీటి పాలనలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం అందడం లేదని, విద్య, వైద్యం ప్రైవేటీకరణ దిశగా పరుగులు పెడుతుందని వారు దుయ్యబట్టారు. దళితులు, మైనారిటీలు, గిరిజనులు, మహిళలు, బలహీన వర్గాలపై దాడులు అధికమయ్యాయని వారు ఆరోపించారు. నిస్వార్థంగా బాధిత ప్రజల వైపు నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎర్రజెండా సిపిఎం పార్టీని ప్రజలు ఆరాధించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహిపాల్, శేఖర్, గఫూర్, రమేష్ పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



**చేర్యాల, జనవరి 21 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందుతాయని జిల్లా కలెక్టర్ ఎం.మాను చౌదరి అన్నారు. గ్రామసభలో భాగంగా మంగళవారం చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు కలెక్టర్ మాను చౌదరి హాజరై గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటినుండి 24 వ తేదీ వరకు మూడు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితాను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు, అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ /వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు, మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల తహసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో మహబూబ్ అలీ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

# అర్ధాంతంగా ముగించిన గ్రామసభ

**జిన్నారం, జనవరి 21, (జనంసాక్షి):** జిన్నారం మండల కేంద్రం మంగంపేట గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ మంగళవారం నాడు నిర్వహించారు. అర్హులైన వారికి ఆత్మీయ భరోసా రైతుబంధు భరోసా ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు రాలేదని గ్రామసభను బహిష్కరించారు. అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని స్థానికులు తీవ్ర ఆందోళన చేశారు.అధికారులు గ్రామసభను అర్ధాంతంగా గ్రామసభను ముగించుకొని వెనుతిరిగారు.




# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్



**కంగ్టి, జనవరి 21, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్ సూచించారు. మంగళవారం గ్రామ సభల ద్వారా దంఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినారు దెగుల్ వాడి, చందర్ నాయక్ తాండలో ఏడిఏ, రాజారామ్ తాండ స్పెషల్ అధికారిగా మండల ఎంపీడీఓ సత్తయ్య దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవార్ రాజు, తాజా మాజీ సర్పంచ్‌లు పల్లవి పరశురాం, ఖీరు నాయక్, మాజీ ఎంపీటీసీ గంగారాం, బన్సీలాల్, కిషన్, బాబూసింగ్, గణేష్, చందర్, బలరాం, శంకర్, మణిరం, మీట్టు నందు నాయక్, నాగనాథ్, ఎకనాథ్, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బందిలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందాలి

- ఆర్డిఓ మహిపాల్ రెడ్డి



**శివ్వంపేట, జనవరి 21, (జనంసాక్షి):** అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి వారిని ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో మంగళవారం గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభకు ఆయన హాజరై గ్రామసభలో ప్రసంగించారు. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలపై ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బండారి గంగాధర్, గుల్లయ్యగారి రాములు, బండారి కిష్టయ్య, కమ్మరి సురేష్, గాండ్ల ఆంజనేయులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, కమ్మరి సురే ష్, చింత స్వామి, బొంది శ్రీనివాస్ గౌడ్, బుర్ర మురళి గౌడ్, సంద్ర లక్ష్మయ్య, కుమ్మరి నాగరాజు, పిల్లి మధు, కానుకుంట నర్సింలు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామసభ విజయవంతం చేశారు. ఈ గ్రామ సభలో ఉప తహసిల్దార్ షఫీయోద్దీన్, ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**చిన్నశంకరంపేట, జనవరి 21, (జనంసాక్షి):** ఆక్సిజన్ లేజర్ ఆస్పత్రి యజమాన్యం సౌజన్యంతో చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి శిబిరానికి రోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆదునాతికమైన పరికరాలతో రోగుల కండ్లను పరిశీలించారు అనంతరం కంటి అద్దాలు అందించారు. ఇందులో 75 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని, మరో ఏడుగురుకి షుగర్ పేషెంట్లకు ఆపరేషన్లు అవసరమని డాక్టర్ తహనీయాత్ అమీరా, ఆజాద్ హాలీ, డాక్టర్ కోటేశ్వర్, డాక్టర్ కృపా, డాక్టర్ జలాల్ కంటి వైద్య శిబిరంలో రోగులను పరిశీలించారు.

# చెరుకు తోటలో అగ్నిప్రమాదం

➢ కాలి బూడిదైనా యాభై ఎకరాల పంట
➢ కోటి రూపాయల నష్టం జరిగినట్లు అంచనా



**మొగుడంపల్లి, జనవరి 21, (జనంసాక్షి):** మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామ శివారులో చెరుకు తోటల్లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దాదాపు 50 ఎకరాల చెరుకు పంట పూర్తిగా కాలిపోవడంతో రైతులు పెద్ద నష్టాన్ని ఎదుర్కొన్నారు.వార్త తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. పంటతో పాటు ఆర్థిక నష్టం కూడా పెద్దఎత్తున జరిగింది. స్థానిక రైతుల సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాదం వల్ల దాదాపు రూ.కోటి నష్టం జరిగినట్లు అంచనా చెరుకు పంట పూర్తిగా దగ్ధమైపోవడంతో రైతుల ఆశలు భగ్నమయ్యాయి. తహసీల్దార్ హాసీనా బేగం ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జరిగిన నష్టంపై వివరాలు సేకరించి, ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ఈ అగ్నిప్రమాదం వల్ల ఆర్థికంగా నష్టపోయిన రైతులు ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిహారం అందించాలని, తమకు ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలలో భాగంగా మెదక్ పట్టణంలోని అవుట్డోర్ స్టేడియం నందు పురుషులు, మహిళా ఉద్యోగులకు మంగళ వారం జిల్లా స్థాయి చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ మరియు వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించారు. వివిధ క్రీడలలోఎంపికైన జిల్లా జట్లు ఇదే నెల 23,24 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించే ఈ క్రీడల పోటీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డీలు హరీష్ మరియు ప్రదీప్ రెడ్డిలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేసి ఆదుకోవాలి



**న్యాల్‌కల్, జనవరి 21, (జనంసాక్షి):** ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేసి ఆదుకోవాలని మండలంలోని మల్గి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి విన్నవించారు. మంగళవారం స్థానిక గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆర్థిక సాయం, తదితర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమకోరేలా చొరవ తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పలువురు అర్హులైన అభ్యర్థుల పేర్లు జాబితాలో గల్లంతయ్యాయని, తిరిగి దరఖాస్తు స్వీకరించి పరిశీలన ఆదుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలి

➢ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం రహదారి సురక్ష అభియాన్ శ్రద్ధ 2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ1.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.రేపు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు 9వ తరగతి నుండి డిగ్రీ కాలేజ్ చదువుతున్న విద్యార్థులతో బైక్ ర్యాలీ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ వెంకటస్వామి, విజయలక్ష్మి, శ్రీలేఖ, విజయలక్ష్మి, కానిసేటబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్జమర్రిలో రసవత్తరంగా గ్రామసభ

➢ ఇందిరమ్మ కమిటీ పేర్ల తప్పు పట్టిన గ్రామ ప్రజలు
➢ ఇందిరమ్మ రైతు ఆత్మయ భరోసాలో తప్పులే



**చిలప్ చేడ్, జనవరి 21, (జనంసాక్షి):** మండలంలోని అజ్జమర్రి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో అన్ని తప్పుల తడకలే మొట్టమొదటగా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం గ్రామ సభలకు విలువలు లేకుండా చేస్తుంది. గతంలో అజ్జమర్రి గ్రామ ప్రజలందరూ ఏర్పాటు చేసుకున్న ఇందిరమ్మ కమిటీనీ గ్రామ సభ మినిట్‌లో రాసుకున్నటువంటి చర్చలకు విలువలు లేకుండా చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ ప్రజలు వారి సమక్షంలో అన్ని వర్గాలకు సంబంధించిన వారిని ఎంపిక చేసుకున్న ఇందిరమ్మ కమిటీ పేర్లను కాకుండా ఒక పార్టీ వర్గానికి చెందిన పేర్లను గ్రామ సభలో తెలియజేయడంతో గ్రామ ప్రజలు అదికారులపై తిరగబడ్డారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న భూమిలేని వారిని గుర్తించి సంవత్సరానికి 12,000 ఇవ్వాలనుకున్న పథకంలో భూమి ఉన్న వారినే భూమిలేని లబ్ధిదారులుగా గుర్తించిన అధికారులు ప్రజలు మీరు గుర్తించిన లబ్ధిదారులకు అందరికీ భూమి ఉందని ప్రజలు మేము భూమిలేని రైతుల పేర్లను గ్రామ సభలో ఇస్తాము నమోదు చేసుకోండి అని చెప్తే అధికారుల నమోదు చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందనీ గ్రామసభలో ప్రజలు అధికారులను నిలదీశారు. అలాగే ఇందిరమ్మ కమిటీకి సంబంధించిన గతంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని కొనసాగించాలని పైఅధికారుల ఒత్తిడితో రాజకీయ లబ్ధి కోసం రాజకీయంగా ఒక్క పార్టీకి వత్తాసు పలుకుతూ అధికారులు తీసుకునే నిర్ణయాలకు వారె బాధ్యత వహించాల్సి ఉంటుందని గ్రామ ప్రజలు గ్రామసభలో అధికారులను హెచ్చరించారు. మేము ప్రజలము అందరము కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఇందిరమ్మ కమిటీని కోసాగించాలని స్థానిక స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ గౌడ్‌కు ఎంపిడిఓకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లయ్య విరస్వామి బాల్ రాజ్ సత్యం శ్రీశైలం అశోక్ నగేష్ శంకరయ్య క్రిష్ణ రాజు సతీష్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ

➢ హాజరైన జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య



**పాపన్నపేట, జనవరి 21, (జనంసాక్షి):** ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలు మండలంలో 36 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మూడు రోజుల పాటు జనవరి 21, 22, 23 తేదీలలో జరుగుతాయి. 1).రైతు భరోసా 2).ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3).రేషన్ కార్డులు 4).ఇందిరమ్మ ఇండ్లు గూర్చి ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. మొదటి రోజు మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. కాగా తొలి రోజు మంగళవారం 12 గ్రామపంచాయతీలలో దౌలాపూర్, యూసుఫ్ పేట, కొత్త లింగాయిపల్లి,గాజులగూడెం,తో పాటు పలు గ్రామాలలో ఈసభలు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణు వర్ధన్, ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్, ఎంఈవో ప్రతాప రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వ్యవసాయ శాఖ అధికారులు జనార్ధన్, రజిత, ఆసిఫ్, ఆయా గ్రామల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాలు లబ్ది

➢ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**మొగుడంపల్లి, జనవరి 21, (జనంసాక్షి):** పేరు రాలేదని ఎవరు దిగులు చెందొదని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం జనవరి 26న ప్రవేశపెట్టబోయే నాలుగు పథకాలపై ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించగా మొగుడంపల్లి మండల పరిధిలోని గొట్టిగార్పల్లి మంగళవారం రోజు గొట్టిగార్పల్లి గ్రామ సభకు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. తను మాట్లాడుతూ గ్రామాలలో కార్యదర్శులు స్వయంగా వెళ్లి స్థలం ఉండి ఇల్లు లేని వారు, ఇల్లు లేనివాళ పేర్లు నివేదిక తయారు చేశారు. నివేదికపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా అభ్యంతరాలు తెలియజేస్తే మరల సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు చేస్తామని అన్నారు. ఎవరు గొడవలు పెట్టుకోవద్దు అని మీ పేరు రాలేదని దిగులు చెందకుండా ఏమైనా సమస్యలు ప్రతి గ్రామాల్లో సయా కేంద్రాలను ఏర్పాటు చేశాము వాటిని ప్రజల వినియోగించు కోవాల్సిందిగా తెలియజేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్, మండల అధికారులు, కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతలో కుటుంబం పాత్ర కీలకం

**వనపర్తి క్రైమ్, జనవరి 21, (జనంసాక్షి):** రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉన్నాయి వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమే. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ రక్షణకు ముఖ్యమైనది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్ట్‌లు ఉపయోగించాలి. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించడం అవసరం. సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్‌కి నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పిల్లలకు నేర్పించాలి. భారత్‌లో ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ట్రాఫిక్ పోలీసులే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందనీ అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. రోడ్లను సురక్షితంగా మార్చడానికి ప్రతి కుటుంబం కలిసి పనిచేయాలి. ముందుచూపు, జాగ్రత్తలు, క్రమశిక్షణతో రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21, (జనంసాక్షి):** నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో నాయి బ్రాహ్మణులు ఎక్కువగా ఉన్నా రాజకీయంగా అభివృద్ధి సాధించలేదన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలమని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంగారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షులుగా దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా రాంజోల్ ప్రభు, సహాయ కార్యదర్శిగా మురహరి, కోశాధికారిగా శేఖర్, ఉప కోశాధికారిగా స్వాగత్ ప్రభు, ప్రచార కార్యదర్శిగా కుమార్, సలహాదారులుగా పెంటయ్య, వీరభద్ర అంజయ్య, రామచందర్, దుర్గేష్, యూత్ గౌరవ అధ్యక్షులుగా ఆంజనేయులు, అధ్యక్షులుగా చరణ్, ప్రధాన కార్యదర్శిగా రాము, ఉప అధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శిగా సాయికిరణ్, హనుమంతు, కోసదకరి రాజు, ప్రచార కార్యదర్శిగా నితిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీహరి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఆకాశావేణి, జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం ప్రధాన కార్యదర్శి రాజారామ్ కోశాధికారి సత్యం, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, వీరన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు అనసూయ పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలి

- **బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోష్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో మార్పులు చేపట్టాలని... అర్హులైన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని... గుడిసెల్లో నివాసం ఉండడంతో పాటు, అద్దె ఇళ్లలో ఉంటున్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంగళవారం జరిగిన గ్రామ సభల్లో అధికారుల దృష్టికి ప్రజలు విన్నవించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్, తుక్కాపూర్, సీతారాం తండా, వెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జరిగాయి. కోనాపూర్‌లో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో కొల్చారం మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ సర్పంచులు మోత్కు మల్లేశం, రమేష్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికలో 2023-24 సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో 20 పని దినాలు చేసినవారికి చోటు లభించడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని, భూమిలేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రామ సభలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మహేష్, ప్రశాంత్, రాజేశ్వరి, నాయకులు శ్రీశైలం, మాలోత్ శ్రీను, శ్రీధర్ పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ అజాగ్రత్తతో యువకుడు మృతి

- **చిన్న ఘనపూర్ ఏడుపాయల కమాన్ వద్ద ఘటన**
- **రెండు నిమిషాల్లో ఇంటికి చేరి సమయంలో లారీ ఢీకొని యువకుడి మృతి**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** వేగంగా వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చిన్నగనాపూర్ ఏడుపాయల కమాన్ మూలమలుపు వద్ద జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగంపూర్ తండా (ఐఎంఎల్ డిపో సమీపంలో) చెందిన గుగులోతు పీర్య మొదటి కుమారుడు గుగులోత్ పవన్ (22) తన మోటార్ సైకిల్ పోతంశెట్టిపల్లి చౌరస్తా నుండి చిన్న గణపురం తండకు వస్తుండగా తండాకు 100 మీటర్ల దూరంలో ఉన్న చిన్న గణపురం ఏడుపాయల కమాన్ ముందు ఉన్న మూలమలుపు వద్ద సంగారెడ్డి వైపు నుండి మెదక్ వైపు వెళ్తున్న లారీ రాంగ్ రూట్లో వచ్చి బైక్ను ఢీకొట్టడంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికొచ్చిన కొడుకు పవన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండ్రి పిర్య, తల్లి శాను, కుటుంబ సభ్యుల రోదనలు తండావాసులను గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. పవన్ తాండవాసులతో గ్రామస్తులతో కలుపుగోలుగా ఉండేవాడని హార్వెస్టర్ డ్రైవింగ్ నేర్చుకుంటూ గ్రామస్తులకు సహకరిగా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. రాంగ్ రూట్ లో లారీ నడిపి పవన్ మృతి కారణమైన లారీ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## గ్రామాల్లో గందరగోళంగా గ్రామసభలు



పై అధికారుల ఒత్తిడితో రాజకీయ లబ్ధి కోసం రాజకీయంగా ఒక్క పార్టీకి వత్తాసు పలుకుతూ అధికారులు ఇందిరమ్మ కమిటీని ఫైనల్ చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. గ్రామస్తులు అందరు కలిసి ఏకగ్రీవంగా నిర్ణయించుకున్న పేర్లను కాదని ఒక పార్టీకి సంబంధించిన పేర్లు ప్రకటించడంతో అధికారుల వెల్లడించిన జాబితాను వ్యతిరేకించారు. గతంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని అన్ని పార్టీలకు సంబంధించిన గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా అన్ని వర్గాలకు సంబంధించిన వారిని గుర్తించి ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేసుకొని పై అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామసభలో గతంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని కొనసాగించాలని గ్రామసభ ద్వారా గ్రామసభ ఏర్పాటు చేసిన అధికారులకు మెమోరాండం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య విరస్వామి బాల్ రాజ్ సత్యం అశోక్ నగేష్ శ్రీశైలం సతీష్ క్రిష్ణ శంకరయ్య భాగయ్య ఉన్నారు.

## గురువారం పాపన్నపేటలో ప్రజాపాలన గ్రామసభ



**పాపన్నపేట, జనవరి 21, (జనంసాక్షి):** మండల కేంద్రం పాపన్నపేటలో జనవరి 23 గురువారం ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎమ్. నయీమ్ తెలిపారు. ఈసభకు ప్రత్యేక అధికారి డి.ఎల్.పి.వో సురేష్ బాబు హాజరవుతారని అన్నారు. 1).రైతు భరోసా 2).ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3).రేషన్ కార్డులు 4).ఇందిరమ్మ ఇండ్లు గూర్చి ప్రజల నుండి దరఖాస్తులు అధికారులు తీసుకోనున్నారు.

## మాజీ మంత్రిని కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే



**మెదక్ బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ గచ్చుబౌలీలోని తన నివాసంలో మరియాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుల్చారం మండల మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యం గారి వెంకట్ రెడ్డి, వంగల షేక్ రెడ్డి, మంగలి నవాజ్, మంగలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు ఆహ్వానం



**పాపన్నపేట, జనవరి 21, (జనంసాక్షి):** పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 28న కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని కబడ్డీ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు డి.మధుసూదన్ తెలిపారు. పాపన్నపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ (బాలురు) జూనియర్ (బాలురు,బాలికలు)విభాగాలలో ఎంపికలు జరుగుతాయని దేహ బరువు సీనియర్ విభాగంలో 85 కిలోలు, జూనియర్ విభాగంలో 55 కిలోలు మించరాదన్నారు. పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ సంబంధిత పత్రాలతో రావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఆదిలాబాద్ లో రాష్ట్ర స్థాయి పోటీ, హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. పూర్తి వివరాల కై 9010735121 లేదా 9000222180 చరవాణికి సంప్రదించాలన్నారు. ఇందులో భాగంగా సీనియర్ అడ్వైజర్ సార గోపాల్, ఉపాధ్యక్షులు బి.కుమార్, సిహెచ్ రాజా గౌడ్, డి.రవి, ఎం.రవి, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, శశికుమార్, సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

➤ **మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి**



**మఖ్తల్, జనవరి 21, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీలో అర్హులకు అన్యాయం జరిగితే ఏమాత్రం సహించేది లేదని మాజీ ఎంపీటీసీ జి. బలరాంరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేదలకు ఏటా రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అనర్హులకు ఆర్థిక సహాయం అందిస్తుండడం విడ్డూరం అన్నారు. భూమి కలిగిన వారి పేర్లు సైతం జాబితాలో ఉన్నప్పటికీ భూమిలేని నిరుపేదల పేర్లు జాబితాలో లేకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు లబ్ధి చేకూరేలా అధికారులు జాబితాలను రూపొందించడం సరికాదన్నారు. అన్ని గ్రామాల్లోనూ లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి అర్హులకు న్యాయం చేయాలన్నారు. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో, సైబర్ మోసాల పట్ల అవగాహన సదస్సు



**వీపనగండ్ల, జనవరి 21, (జనంసాక్షి):** ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం బాలికలను రక్షించుట ,బాలికల విద్య, సైబర్ మోసాల గురించి పలు అంశాల గూర్చి విద్యార్థులకు వివరించారు. బాలికలకు గృహహింస చట్టం, సమాన హక్కు చుట్టాల పైన అవగాహన కల్పించారు, బాలికలు,మహిళల రక్షణ కొరకు హెల్ప్ లైన్ చైల్డ్ కేర్ 1098 ,సైబర్ క్రైమ్ గురించి 1930 వృద్ధుల గురించి 14567, పోలీసుల రక్షణ కోసం 100 సంఖ్యలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సభల్లా లేవు కాంగ్రెస్ సభల్లా ఉన్నాయి

➤ **బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**



**కృష్ణ, జనవరి 21, (జనంసాక్షి):** ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు, ప్రభుత్వ సభలుగా, లేవని కాంగ్రెస్ సభలుగా ఉన్నాయని కృష్ణ, ఉమ్మడి మాగనూర్ మండల బిజెపి అధ్యక్షుడు నల్లే నర్సప్ప ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టె 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు బరోసా కార్యక్రమలపై క్రిష్ణ మండలంలోని చేగుంట, మాగనూర్ మండలంలోని మందిపల్లిలో నిర్వహించిన గ్రామ సభల్లో వేదిక పై ఎమ్మెల్యే, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూర్చొని ప్రోటోకాల్ కు విరుద్దంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమని తలపించే విదంగా అధికారులు నడుచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అధికార ధర్పన్ని వీడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు వారింపచేసెల ప్రభుత్వంపై ఒత్తిడి చేసి మీచిత్త సుద్దిని చాటుకోవాలని అన్నారు. అధికారులు ఇలాంటి తప్పిదలు చేయకుండా చూడాలని అన్నారు.

# ప్రజాపాలనలో ఇచ్చిన హామీలను లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక





**శ్రీరంగాపూర్, జనవరి 21, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆదేశం మేరకు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ జానంపేట తాటిపాముల, నాగసాని పల్లె గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న శ్రీరంగాపూర్ ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండలం ఎమ్మార్వో మురళి గౌడ్, ఎంపీడీవో రవి నారాయణ ఎంపీ ఓ రాజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల నాయకులు బీ రాజశేఖర్ రెడ్డి ఆశన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తారని ఇట్టి గ్రామసభలో ప్రతి ఒక్కరూ హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే జనవరి 26వ తేదీన నాలుగు పథకాల అర్హుల ఎంపిక గురించి మాట్లాడడం జరిగింది. 1రేషన్ కార్డు జారీ, 2 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 3 రైతు భరోసా, 4 ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తము గ్రామసభలో నిజమైన లబ్ధిదారులు గుర్తించాలని వారు మాట్లాడటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ మురళి గౌడ్ మండల డెవలప్మెంట్ అధికారి ఆదినారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ నాయ కులు వీరం రాజశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పి అశోక్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి యాదవ్, ఎం వెంకటస్వామి యాదవ్, ఎస్టీ సెల్ నాయకుడు బలరాం నాయక్, ఎస్ బుడ్డయ్య యాదవ్ స్వామి యాదవ్, ఎంపీ ఓ రాజు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ పి సుజాత, ఆశన్న, నాగాసాని పల్లెచిన్నగోవిందు, ఈశ్వరయ్య, ఆంజనేయులు, విజయ కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఖిల్లాలో ఘనంగా ప్రజాపాలన గ్రామ సభ

➤ **గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

➤ **కార్యదర్శి రవి తేజ**



**ఖిల్లా ఘనపురం, జనవరి 21, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమం మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రవితేజ ప్రజా పాలన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు చేకూరాలని ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు అమలు చేయడానికి గ్రామ సభల ద్వారా నిర్వహించడం జరుగుతుంది అని మొదటగా రేషన్ కార్డ్ సవరణలు కోసం గతా బిఆర్ఎస్ ప్రభుత్వం అయంలో మి సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు జాబితా ఆన్లైన్ లో ఉన్నది. వాటి వివరాల ప్రకారం అప్పటి ప్రభుత్వం కేవలం రేషన్ కార్డులో పేర్ల మార్పిడి, చేర్పులు మాత్రమే జరిగాయి అని ఆ జాబితాలో ఉన్న వారు మల్లి ప్రజా పాలన దరఖస్తులో నూతన రేషన్ కార్డు కోసం ధరస్తు చేసుకున్నారు. అని దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి ఇళ్ల స్టలలను,ప్రస్తుతం ఇంటిలో ఉన్నపై కప్పు, మిగతా వివరాలను ఆన్లైన్ లో పొందు పరచడం జరిగింది అన్నారు. మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 2023-24 కరువు కూలిలో ఇరవై రోజులు పని చేసి భూమి లేని వారి ఆన్లైన్ జాబితా ఆధారంగా 168 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించనుంది అని అన్నారు. అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావా లని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుగుణ మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, పంచా యతీ సెక్రటరీ రవితేజ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పైన ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చిన శ్రీరామ్ యూత్ సభ్యులు



**వీపనగండ్ల, జనవరి 21, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు మొత్తం రహదారి పైన రావడంతో దుర్గంధ వాసనతో అనారోగ్య పాలవుతున్నామని శ్రీరామ యూత్ సభ్యులు ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. చాలా కాలం నుండి డ్రైనేజీ సమస్య నుండి బాధపడుతున్నామని అదేవిధంగా అనారోగ్య పాలవుతున్నామని అందుకే ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు ఎంపీడీవోను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ సభ్యులు రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభలను విజయవంతం చేయండి

**పెబ్బేరు, జనవరి 21, (జనంసాక్షి)**

పెబ్బేరు పురపాలక సంఘంలో ప్రజాపాలనలో భాగమగా మంగళవారం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, రైతు భరోసా ఆత్మీయ భరోసా పథకాలపైన 1,2,9 మరియు 10 వ వార్డులలో వార్డు సభలు నిర్వహించి పై తెలిపిన నాలుగు పథకాలపై అర్హులైన లబ్దిదారులకు నివేదికను చదివి వినిపించడం జరిగినది... ఇట్టి కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి మార్కెట్ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి , వార్డు కౌన్సిలర్లు పార్వతి దేవి అశ్విని సత్యనారాయణ ,పద్మ వేణుయాదవ్ మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు తహశీల్దార్ లక్ష్మీ ,స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్, వార్డు ఆఫీసర్లు ఉమావతి, శిరీష, ప్రశాంత్, ధర్మతేజ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మరియు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా గ్రామ సభలు ప్రారంభం

• పథకాలకై... పరుగులు



**పెబ్బేరు, జనవరి 21, (జనం సాక్షి):** పెబ్బేరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గ్రా మసభలు అటహాసంగా ప్రారంభ మయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలలో భాగంగా జనవరి 26వ తేదీన అమలయ్యే నాలుగు పథకాల అర్హుల ఎంపిక గురించి గ్రామ సభలు నిర్వించడం జరిగింది. ఇది నిరంతర ప్రక్రియ అనినాయకులు మాట్లాడుతూ ఎవ రైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని మాట్లాడారు. ఇట్టి కార్య క్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, రెండవ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్ చిన్న ఎల్లరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దయాకర్ రెడ్డి, వీరస్వామి, సునీల్, ఎల్లమ్మ,ఉమా రెండవ వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** జనవరి 26న జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్, ఓపెన్టాప్ జీప్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖకు అప్పగించారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం ఆర్డీవోకు అప్పగించారు. భారీకేడింగ్, స్టాల్స్, డయాస్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాట్లు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈఓ యాదయ్య, ఏమో భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఇతర ఇతర శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తికి 1000 జరిమానా విధింపు

• పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో వాహనాలలు తనిఖీల్లో పట్టుబడ్డ వెంకటేష్ తండ్రి మహదేవప్ప, పరమేశ్‌పల్లి గ్రామం, కర్ణాటకకు చెందిన వ్యక్తికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 310 పర్సంటేజ్ వచ్చినందున కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ అరవింద్ నారాయణపేట, జడ్జ్ శ్రీమతి సయ్యద్ జకీయ సుల్తానా ముందు హాజరు పరచగా వెంకటేష్‌కి జైలు శిక్ష, 1000 జరిమానా విధించడం జరిగిందని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# విజయవంతమైన గో ఆధారిత వ్యవసాయం అవగాహన సదస్సు



**మక్తల్, జనవరి 21, (జనంసాక్షి):** గో ఆధారిత వ్యవసాయంపై అవగాహన సదస్సు వైభవంగ జరిగింది. వివిధ గ్రామాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు జిల్లా శిక్షణ ప్రముఖ్ రాజవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ప్రయోజనాల గురుంచి. రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రజల ఆరోగ్యం దృశ్య ప్రకృతి వ్యవసాయంతొ పంటలు పండించాలని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని రాజ వర్ధన్ రెడ్డి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర గోసేవ ప్రముఖ్ ఆకు తోట రామరావు, జిల్లా గోసేవ ప్రముఖ్ గంగుల ముకుంద రెడ్డి, కొండయ్య, నిర్వహకులు రఘుప్రసన్న భట్, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

• కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నారాయణ



**ఖిల్లా ఘనపురం 21 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాయణ మంగళవారం తనా నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామ సభలా ద్వారా అసలైన నీరు పెదాలకు అర్హులైన కుటుంబాలకు సరైనా న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనూహ్యంగా ఆలోచించి గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలు లబ్ది దారులకు నేరుగా అందాలని వారి గొప్ప ఆలోచన అని అన్నారు. అలాగే గ్రామ కార్యదర్శులు మండల వ్యాప్తంగా అధికారులు పరదర్శకంగా గ్రామ సభలలో, సర్వేలో, భాగమయ్యారు. కార్యదర్శుల నుండి మండల ప్రత్యేక అధికారుల వరకు పేద ప్రజల పట్ల ప్రేమగా వ్యవహరిస్తూ ప్రజా పాలన గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలవివరిస్తూ ప్రజల మన్నన్నాలు పొందుతున్నారని అన్నారు.

# నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్, జనవరి 21, (జనంసాక్షి):**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపురం గ్రామంలోకూతల లక్ష్మయ్య ఇంటి నుండి చెరువు కాలువ వరకు నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న పాల్గొన్నారు. ఇట్టి డ్రైనేజీకి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మాజీ సర్పంచ్వెంకటస్వామి, కృష్ణయ్య, కూతల లక్ష్మయ్య, ఎస్ రాముడు, క్రషర్ భాస్కర్, మౌలాలి, జలుకాని లక్ష్మయ్య, జలకాని బాలరాజు, మేకల రాజు, బోయ ఆనందు, కూతల అంజి, జలు కానీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

• మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు



**ఉర్కొండ, జనవరి 21, (జనంసాక్షి):** మండలంలోని ఊర్కొండ, రాచాలపల్లి, ముచర్లపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం రోజు నిర్వహించడం జరిగింది. మండలంలో మూడు టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీడీఓ కృష్ణయ్య,రాంకోటి తహసిల్దార్, దీప్తి వ్యవసాయ అధికారి టీం లీడర్లుగా వ్యవహరిస్తూ ప్రజల నుండి వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ముచర్లపల్లి, ఊర్కొండ గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావ్ పాల్గొనడం జరిగింది.

# వైభవంగా మహాపుర ఆఇ ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** పట్టణానికి సమీపంలో గల దామార్గిద్ద రోడ్‌లో వెలసిన మహాపురే ఆఇ ఎల్లమ్మ జాతర ఉత్సవాలను స్వకుళ సాలి సమాజ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు మర్గమ్మ దేవాలయం నుండి పల్లకి ఊరేగింపు అమ్మవారి మూల విరాట్ విగ్రహనికి మహా అభిషేకం కుంకుమార్చన పుష్పాలంకరణ ప్రత్యేక పూజలతో పాటు నైవేద్యం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వకుళ సాలి సమాజ్ అధ్యక్షులు రమేష్ జరంగ్ ప్రధాన కార్యదర్శి విజయ్ ఎడికే,కోశాధికారి కృష్ణ గుండా, అంబర్ నాథ్ కాంబ్లె కిషోర్ దొత్రే హంస రాజ్ దస్ నాం, మెలగిరి కాంబ్లె తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**పెబ్బేరు, జనవరి 21, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి గోవింద నాయుడు తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఇందులో ఆ పథకాలకు సంబంధించిన అర్హులైన జాబితాను గ్రామ సభలో అధికారులు చదివి వినిపించారు.

# ఆక్రమణకు గురివుతున్న చెరువులను కాపాడాలి

• ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం



**లింగాల, జనవరి 21, (జనంసాక్షి):** లింగాల మండలం ప్రాంతంలోని ఆక్రమణకు గురివుతున్న చెరువులు, కుంటలను కాపాడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం అన్నారు. ఈసందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ముదిరాజ్‌లు తమ కుల వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. లింగాల మండలంలోని 7 పెద్ద చెరువులు, 117 చిన్న చిన్న కుంటలు మొత్తం కలిపి 125 చెరువులు, కుంటలు ఉన్నాయని తెలిపారు. కొంతమంది చెరువు, కుంటల చుట్టూ పోలాలు ఉన్న రైతులు చెరువులను, కుంటలను పూర్తి కబ్జా చేసున్నారని తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా కలిసి చెరువుల యొక్క సర్వే చేసి హద్దులు గుర్తించాలని కోరారు. లింగాల మండలంలోని చాలా మంది మత్స్యకారులు చెరువులోకి చిన్న చిన్న చేప పిల్లలను వదిలి,పెద్దగా అయిన తరువాత అమ్మీ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. చెరువులను, కుంటలను కబ్జా చేయడం వల్ల ఎలా జీవనం కొనసాగించాలని మత్స్యకారులు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామసభల పేరుతో స్థానిక ఎన్నికలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

➤ **బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు**

**వనపర్తి క్రైమ్, జనవరి 21, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల లబ్ధిదారుల ప్రకటన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలను తలపించే విధంగా ఉన్నాయని ఎక్కడ కూడా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తీవ్రంగా విమర్శించారు. వనపర్తి మండలంలోని చిట్యాల మేజర్ గ్రామపంచాయతీగా ఉందని 2743 ఓటర్లు 4000 పైచిలుకు జనాభా కలిగిన గ్రామంలో కేవలం 24 రేషన్ కార్డులను సివిల్ సప్లై,రెవెన్యూ విభాగం ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరిగిందని తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులకై వందలాది కుటుంబాలు నిరీక్షణ చేస్తున్నారని, రైతు కూలీలకు 15వేలు ఆత్మీయ భరోసానిస్తానన్న కాంగ్రెస్ షరతుల పేరుతో 747 ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగి ఉంటే కేవలం 44 మందిని అర్హులుగా గుర్తించారని, ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాపాలన సందర్భంగా 862 మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కేవలం 64 మంది తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారని నాలుగు పథకాలకు పూర్తి జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తే మొదటి విడత రెండో విడత మూడో విడత అని సమాధానం దాటవేస్తున్నారని గ్రామ సభలలో మహిళలు రైతులు మహాలక్ష్మి పథకంలో 200500 కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వృద్ధులకు 4000 ఆసరా పెన్షన్ పై నిలదీస్తున్నారని ఏ గ్రామంలో కూడా 100% రుణమాఫీ కాలేదని ఆరు గ్యారెంటీల మాటున 421 అబద్ధపు హామీలకు ఎగిరెగిరి కాంగ్రెస్కు ఓట్లు వేసిన ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో వెంటపడి తరుముతారని కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదన్నారు.



# ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది

➤ **ప్రజాపాలన గ్రామసభల్లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్**



**శ్రీరంగాపూర్, జనవరి 21, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మంగళవారం రోజున వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జానంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చుని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజనపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాలశేషు,పెద్దల నరసింహ, ఉమ్మర్,రాజు, విజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, ఇమ్రాన్, అంజి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పర్వతాలు యాదవ సంఘం అధ్యక్షుడు బాలరాజు యాదవ్, పట్టణ ఎస్ ప్రెసిడెంట్ రామరాజ్, గ్రామ ప్రజలు,అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి తెలుసుకోవాలి

**ఉప్పునుంతల, జనవరి 21, (జనంసాక్షి):** సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్పష్టం చేశారు. ఉప్పునుంతల గ్రామపంచాయతీ, అచ్చంపేట మున్సిపాలిటీ 7వ వార్డు, సభలో ఏర్పాటుచేసిన గ్రామసభకు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జనవరి 26వ తేదీన ప్రవేశపెట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హులైన వారిని, అనర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు, రేషన్ కార్డుకు సంబంధించి గతంలో దర



ఖాస్తు చేయనీ వారి నుండి గ్రామసభ ద్వారా అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్రావు అచ్చంపేట ఆర్డిఓ మాధవి, మండల స్పెషల్ ఆఫీసర్ చందులాల్, ఉప్పునుంతల తాహసిల్దార్ ప్రమీల, స్పెషల్ ఆఫీసర్ రమేష్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా కాంగ్రెస్ పాలన

➤ **వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, జనవరి 21, (జనంసాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పారదర్శకంగా కొనసాగుతుందని ఎవరు ఆత్రుత పడాల్సిన అవసరం లేదని,చివరి మనిషి వరకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్పేట మండల కేంద్రంలో మధ్యాహ్నం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలలో పలు గ్యారెంటీలు ఇప్పటికే అమలు అయ్యాయని మిగతా గ్యారంటీలను సైతం త్వరలోనే అమలు చేస్తామన్నారు. జనవరి 26వ తేదీ నుంచి మరో నాలుగు హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని అందులో రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు అందజేయడం, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 రూపాయలను అందించడం, ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం, సాగు చేసుకునే ప్రతి రైతు కుటుంబానికి రైతు భరోసా అందించ పథకం అమలు చేయనుందన్నారు. నాలుగు రోజులు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తూనే ఉంటారని దరఖాస్తు చేసుకొని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా మండలాల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చారకొండ మండలంలోని పలు గ్రామాల్లో విజయవతంగా ముగిసిన గ్రామసభ



**చారకొండ, జనవరి 21, (జనంసాక్షి):** చారకొండ మండల పరిధిలోని శాంతిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మర్రిపల్లి, సారబండ తండా, కమల్ పూర్, చంద్రాయన్ పల్లి, గోకారం, పలు గ్రామాలలో ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. గ్రామ సభలో భాగంగా శాంతిగూడెం గ్రామంలో ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రజల మధ్యలో లబిదారులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరసనగండ్ల గ్రామ ఏఈఓ వంశీ, గ్రామపంచాయతీ సెక్రటరీ ఎండి అల్తాఫ్, చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిశెట్టి నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొవ్వూరి శ్యామ్, ఆదినారాయణ, తిరుమలేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే శిక్ష తప్పదు

- **ముగ్గురు వ్యక్తులకు రిమాండ్ ఒకరికి జరిమానా**
- **ఎస్సై వెంకట్ రెడ్డి**



**ఉప్పునుంతల జనవరి 21, (జనంసాక్షి):** మద్యం సేవించి వాహనం నడిపితే శిక్ష తప్పదని ఎస్సై జి వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ పరీక్షలో దొరికిన ముగ్గురు వ్యక్తులకు రిమాండ్ విధించడం జరిగింది. అదేవిధంగా ఒక వ్యక్తికి 2000 రూపాయల జరిమానా వేయడం జరిగిందని వారు తెలిపారు మౌని తిరుపతయ్య తండ్రి జంగయ్య, గ్రామం నిజాంబాద్ వంగూరు మండలం, బండ్ల ఆంజనేయులు తండ్రి జంగయ్య, యన్గంపల్లి గ్రామం కల్వకుర్తి మండలం, పేరు గున్న రమణారెడ్డి తండ్రి పెద్దారెడ్డి, గ్రామం తుమ్మలపల్లి వంగూరు మండలం వ్యక్తులను ఎస్సై అచ్చంపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, మెజిస్ట్రేట్ గారు పై ముగ్గురు వ్యక్తులకి రెండు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా విధించి కల్వకుర్తి సబ్ జైల్‌కు పంపించడం జరిగింది అని వారు ఒక ప్రకటనలో తెలిపినారు.

## ప్రధానోపాధ్యాయుడుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**వీపనగండ్ల, జనవరి 21, (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లేష్ కుమార్, రాములు మాట్లాడుతూ... గత నెల 21 న పాఠశాల పునఃశ్చరణ సమయంలో అయ్యప్ప మాల ధరించిన విద్యార్థికి పొరపాటున ఉపాధ్యాయునీ కాలు తగిలితే 23 వ తారీఖున దుండగులు పాఠశాలలోకి చొరబడి ఉపాధ్యాయుని పైన విచక్షణారహితంగా దాడి చేయడం, అతని దుస్తులను చింపివేయడం, అసభ్య పదజాలంతో దూషించడం, పాఠశాలలోని ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు మురళి సూరయ్య బాలేశ్వర్, మండల ఉపాధ్యక్షులు తిరుమలేశచారి, చెన్నమ్మ, కోశాధికారి కృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ అక్బర్, మండల గౌరవ అధ్యక్షులు సలహాదారులు వెంకటేశ్వర్లు, శివుడు, కాశన్న, బాలరాజు, మధు పాల్గొన్నారు.